


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

మంగళవారం | 29 జూలై 2025

పేజీలు 8

# సీమను 'రత్నాలసీమగా' మార్చడమే బీజేపీ లక్ష్యం

- కృష్ణా-గోదావరి మిగులు జలాల సమస్య పరిష్కరిస్తాం
- బిఆర్ఎస్ ప్రాంతీయ విభేదాలను సృష్టిస్తుంది
- సీమను సస్యశ్యామలం చేస్తాం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** ఒకప్పటి రత్నాల రాయల సీమ గల పాలకుల నిర్లక్ష్యంతో రాళ్ళ సీమగా మారిపోయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ అన్నారు. రాయలసీమను రత్నాల సీమగా మార్చడమే బీజేపీ లక్ష్యమన్నారు. కృష్ణా గోదావరి మిగులు జలాల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ, బిఆర్ఎస్ నాయకులు ప్రాంతీయ విభేదాలను సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. రాయలసీమను సస్యశ్యామలం చేసే బాధ్యతను బీజేపీ తీసుకుంటుందన్నారు. సారథ్యం పేరుతో రాష్ట్ర పర్యటనలో

మిగతా 6లో



రాష్ట్ర , జిల్లా అధ్యక్షులు మాధవ్ అభిరుచి మధును గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం



సూర్య www.suryaa.com

మంగళవారం 29 జూలై 2025

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆళ్లగడ్డ శాఖ

టి.బి.రోడ్డు, ఆళ్లగడ్డ, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్ 518543

ఫోన్ నెం.:08519-220050. mail ID: ubin0800201@unionbankofindia.bank

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు (రిజిష్టర్డ్ పోస్ట్ విత్ అక్నాలెడ్జిమెంట్ డ్యూ)

సూచిక: 00201/001/2025-26 తేది: 05-06-2025

దిగువ వారికి ప్రదేశం: ఆళ్లగడ్డ

రుణగ్రహీత పేరు - చిరునామా : MR./MRS.

1.శ్రీ బండ్ల సూర్యనారాయణ తండ్రి:బండ్ల నాగేశ్వరరావు, ఇ.నెం.12-83, బివి నగర్, గోస్పాడు(మం), నంద్యాల
2. శ్రీ బెస్త చిన్న క్రిష్ణ, ఇ.నెం. 1 2 14, కందుకూరు రోడ్డు, ఆళ్లగడ్డ, మొబైల్: 8654865486
3. శ్రీ బోరెడ్డి మహేంద్ర రెడ్డి తండ్రి: బోరెడ్డి నారాయణ రెడ్డి, డి.నెం. 9-17-74, ఆళ్లగడ్డ.
4. శ్రీమతి చాకలి రాజేశ్వరి తండ్రి/భర్త పేరు : సి.నాగమద్దులేటి, 2-1-41,వనికెమ్‌దిన్నె జీనేపల్లి, నంద్యాల
5. శ్రీ చిట్యాల్ కొండయ్య తండ్రి నాగమద్దిలేటి, వనికెమ్‌దిన్నె జీనేపల్లి, నంద్యాల
6. శ్రీ ఇంజేటి గోపాల్ తండ్రి ఇంజేటి పెద్దయ్య, డి.నెం. 4-198-2, పడకండ్ల, నంద్యాల జిల్లా
7. శ్రీమతి ఇంజేటి వెంకటసుబ్బమ్మ భర్త:ఇంజేటి గోపాల్, డి.నెం.4-198-2, పడకండ్ల, ఆళ్లగడ్డ, నంద్యాల
8. శ్రీ జన శిఖామణి తండ్రి పేరు: విజయ్, డి.నెం. 9-16-86, ఎస్.వి.నగర్, ఆళ్లగడ్డ, నంద్యాల
9. శ్రీ కొర్రపాటి శ్రీరామిరెడ్డి తండ్రి పేరు: కె పాపిరెడ్డి, ఇ.నెం. 18, దేవస్థానం వీధి, ఆళ్లగడ్డ
10. శ్రీమతి కైపా పార్వతి భర్త పేరు : రామచంద్ర ప్రభు, 4-2-9, పోలీస్ లైన్, ఆళ్లగడ్డ
11. శ్రీ మలేపాటి రాజశేఖర్ రెడ్డి తండ్రి: సుబ్బారెడ్డి, ముత్తలూరు, రుద్రవరం మండలం, నంద్యాల జిల్లా
12. శ్రీమతి మన్నే సుభద్ర భర్త: వెంకట ప్రతాప్ రెడ్డి, ఇ.నెం. 8 3 17 2, అభ్యుదయ కాలనీ, ఆళ్లగడ్డ
13. శ్రీ పండ్ల చిన్న దస్తగిరి తండ్రి పేరు: పి నారాయణ, 9-13-21, జీనగిరి వీధి, ఆళ్లగడ్డ
14. శ్రీ పట్టికొండ పుల్లయ్య తండ్రి:పి రామదాస్, 9-17-57/1, విశ్వరూప కాలనీ, ఆళ్ళగడ్డ, నంద్యాల జిల్లా
15. శ్రీమతి సత్తిగారి కళ్యాణి భర్త: ఎస్ మహేశ్వర్ రెడ్డి, డి.నెం.1-2-34/1, కందుకూరు రోడ్డు, ఆళ్లగడ్డ
16. శ్రీ షేక్ మహబూబ్ బాషా తండ్రి పేరు: షేక్ మాబు సాహెబ్, 1-3-46, రామదాసు వీధి, ఆళ్లగడ్డ

తనఖాదారు / హామీదారు పేరు - చిరునామా:

17. మెస్సర్స్ ఎ.వి.రూరల్ వేర్ హౌస్, భాగస్వామ్య సంస్థ : చిరునామా: ఆర్.ఎస్. నెం. 384 & 385, ప్రస్తుత నెం. 384/బి2ఎ1,2-5, కడప రోడ్డు, ఆళ్లగడ్డ, నంద్యాల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ 518543.
18. శ్రీ అట్ల వెంకట సుబ్బారెడ్డి తండ్రి: సుబ్బారెడ్డి, మేనేజింగ్ పార్టనర్ ఇ.నెం.28/772/ఎ2/5, లలితా నగర్, ఎన్.జి.ఓ. కాలనీ, నంద్యాల, నంద్యాల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ 518155. & ఇ.నెం. 5-1-25, పాతూరు వీధి, ఆళ్లగడ్డ, నంద్యాల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ 518543.
19. శ్రీమతి అట్ల రుక్మిణమ్మ భర్త : అట్ల వెంకట సుబ్బారెడ్డి, మేనేజింగ్ పార్టనర్ ఇ.నెం.28/772/ఎ2/5, లలితా నగర్, ఎన్.జి.ఓ. కాలనీ, నంద్యాల, నంద్యాల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ 518155 & ఇ.నెం. 5-1-25, పాతూరు వీధి, ఆళ్లగడ్డ, నంద్యాల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ 518543.
20. Ms. అట్ల జాహ్నవి తండ్రి : అట్ల వెంకట సుబ్బారెడ్డి, హామీదారు ఇ.నెం.28/772/ఎ2/5, లలితా నగర్, ఎన్.జి.ఓ. కాలనీ, నంద్యాల, నంద్యాల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ 518155. & ఇ.నెం. 5-1-25, పాతూరు వీధి, ఆళ్లగడ్డ, నంద్యాల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ 518543.

ఆర్యా / అమ్మా,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద ప్రకటన.

పైన తెలిపిన చిరునామాలలోని నం.1 నుండి 20 అయిన మీరు మా ఆళ్లగడ్డ శాఖ నుండి దిగువ తెలిపిన రుణ సదుపాయాలను పొందారు మరియు బకాయిలు / వాయిదా / వడ్డీని తిరిగి చెల్లించుటలో / ఖాతాలు సంతృప్తికరంగా నిర్వహించుటలో మీరు విఫలమయ్యారు మరియు అందువలన ఆర్‌బిఐ మార్గదర్శకాల నిబంధనలో ఇన్‌కమ్ రికగ్నిషన్ అండ్ ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు అనుగుణంగా మీఖాతా/లు దిగువ తెలిపిన తేదీల నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించ బడినవి. సంబంధిత ఎన్‌పిఏ తేదీల నాటికి మొత్తం రూ.1,18,50,747.49 (ఒక కోటి పద్దెనిమిది లక్షల యాభై వేల ఏడు వందల నలభై ఏడు రూపాయల నలభై తొమ్మిది పైసలు) మీఖాతాలో బకాయిగా ఉన్నాయి.

పైన తెలిపిన ఖాతా(ల)కు సంబంధించి పైన తెలిపిన చిరునామాలోని నం.1 నుండి 16 అయిన మీ నుండి బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం వివరాలు దిగువ విధంగా ఉన్నాయి.

| వ. నెం. | ఖాతా సంఖ్య | ఖాతాదారు పేరు | సౌకర్యం రకం | ఎన్‌పిఏ తేది | బకాయి రూ. | వర్తింప చేయ వల్సినవడ్డీ రూ. | అపరాధ వడ్డీ (సామాన్య) రూ. | కాస్ట్/ ఛార్జీలు | మొత్తం బకాయి రూ. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 002030100578252 | బండ్ల సూర్యనారాయణ | RA026 | 05-01-2024 | 5,25,988.70 | 1,06,166.00 | 77,409.54 | 0.00 | 7,09,564.24 |
| 2 | 002030100579774 | బెస్త చిన్న క్రిష్ణ | RA026 | 13-01-2024 | 5,34,260.14 | 52,383.00 | 1,24,494.92 | 0.00 | 7,11,138.06 |
| 3 | 002030100579817 | బోరెడ్డి మహేంద్ర రెడ్డి | RA026 | 13-01-2024 | 5,35,677.00 | 52,524.00 | 1,24,828.06 | 0.00 | 7,13,029.06 |
| 4 | 002030100579808 | బోరెడ్డి మహేంద్ర రెడ్డి | RA026 | 13-01-2024 | 5,24,810.33 | 51,475.00 | 1,30,931.83 | 0.00 | 7,07,217.16 |
| 5 | 002030100576652 | చాకలి రాజేశ్వరి | RA026 | 24-12-2023 | 2,80,108.05 | 57,919.00 | 35,100.19 | 0.00 | 3,73,127.24 |
| 6 | 002030100579756 | చిట్యాల్ కొండయ్య | RA026 | 13-01-2024 | 5,35,207.65 | 52,554.00 | 1,24,723.36 | 0.00 | 7,12,485.01 |
| 7 | 002030100578234 | ఇంజేటి గోపాల్ | RA026 | 05-01-2024 | 5,35,263.00 | 53,706.00 | 1,29,857.01 | 0.00 | 7,18,826.01 |
| 8 | 002030100578243 | ఇంజేటి గోపాల్ | RA026 | 05-01-2024 | 4,72,488.96 | 48,871.00 | 1,15,299.68 | 0.00 | 6,36,659.64 |
| 9 | 002030100579215 | ఇంజేటి వెంకట సుబ్బమ్మ | RA026 | 09-01- 024 | 3,08,600.73 | 49,526.00 | 83,831.39 | 0.00 | 4,41,958.12 |
| 10 | 002030100579826 | జన శిఖామణి | RA026 | 13-01-2024 | 5,34,995.66 | 52,463.00 | 1,24,668.41 | 0.00 | 7,12,127.07 |
| 11 | 002030100574441 | కొర్రపాటి శ్రీరామిరెడ్డి | RA026 | 17-12-2023 | 78,7 9.64 | 13,538.00 | 18,274.77 | 0.00 | 1,10,522.41 |
| 12 | 002030100578650 | కైపా పార్వతి | RA026 | 07-01-2024 | 4,93,828.66 | 50,072.00 | 1,18,488.85 | 0.00 | 6,62,389.51 |
| 13 | 002016030000228 | మలేపాటి రాజశేఖర్ రెడ్డి | RA026 | 25-06-2024 | 4,99,000.00 | 86,914.20 | 96,803.67 | 0.00 | 6,82,717.87 |
| 14 | 002030100579747 | మన్నే సుభద్ర | RA026 | 08-01-2024 | 5,35,677.00 | 52,524.00 | 1,24,765.97 | 0.00 | 7,12,966.97 |
| 15 | 002030100578979 | మన్నే సుభద్ర | RA026 | 08-01-2024 | 1,51,941.46 | 14,934.00 | 37,641.94 | 0.00 | 2,04,517.40 |
| 16 | 002030100579233 | పండ్ల చిన్న దస్తగిరి | RA026 | 09-01-2024 | 5,35,356.81 | 53,054.00 | 1,31,471.94 | 0.00 | 7,19,882.75 |
| 17 | 002030100579206 | పట్టికొండ పుల్లయ్య | RA026 | 09-01-2024 | 5,35,356.65 | 53,119.00 | 1,23,961.37 | 0.00 | 7,12,437.02 |
| 18 | 002030100579783 | సత్తిగారి కళ్యాణి | RA026 | 08-01-2024 | 5,33,999.35 | 52,513.00 | 1,25,347.95 | 0.00 | 7,11,860.30 |
| 19 | 002030100578988 | సత్తిగారి కళ్యాణి | RA026 | 08-01-2024 | 1,48,836.24 | 14,722.00 | 34,363.85 | 0.00 | 1,97,922.09 |
| 20 | 002030100579792 | షేక్ మహబూబ్ బాషా | RA026 | 13-01-2024 | 5,25,439.40 | 51,519.00 | 1,22,441.18 | 0.00 | 6,99,399.58 |
| | | | మొత్తం | | 88,25,545.43 | 10,20,496.20 | 20,04,705.86 | 0.00 | 1,18,50,747.49 |

మొత్తం బకాయి లేదా చెల్లించబోయే మొత్తం బకాయి నిమిత్తం తిరిగి చెల్లింపు హామీ కల్పించేందుకు దిగువ వివరించబడిన స్థిరాస్తుల తనఖా రూపంలో శ్రీ **అట్ల వెంకట సుబ్బారెడ్డి & అట్ల జాహ్నవి** 10.05.2019న ఎంఓడిటిడి దస్తావేజులు నిర్వహించారు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ కల్పించారు.

క్రమ సంఖ్య - ఆస్తుల వివరాలు:

**1).**ఆళ్లగడ్డ, కడప-కర్నూలు రహదారి, ఎన్.హెచ్. - 18, కందుకూరు రోడ్డు, దిగువ తెలిపిన ఆర్.ఎస్. నెంబర్లలోని శ్రీ అట్ల వెంకట సుబ్బారెడ్డికి చెందిన వాణిజ్య భూమి, భవన ఆస్తి (ఎ.వి.రూరల్ వేర్ హౌస్ గోదాము, కార్యాలయ గది, వాచ్‌మెన్ గది) యొక్క ఇ.ఎం.

| ఆర్.ఎస్.నెం. - | విస్తీర్ణం ఎకరాలలో |
|---|---|
| 384/బి2ఎ1 | : 0.93 |
| 384/బి2బి1 | : 1.51 |
| 384/బి2సి1 | : 0.08 |
| 385/2 | : 0.95 |
| మొత్తం విస్తీర్ణం | : 3.47 |

సేల్ డీడ్ నెం. 2301/1995
తేదీ 31.08.1995.
హద్దులు: తూర్పు: కెనాల్,
పడమర: ఎన్.హెచ్. రోడ్డు,
ఉత్తరం: శ్రీ అట్ల వెంకట సుబ్బారెడ్డి భూమి,
దక్షిణం: రోడ్డు.

**2).**ఆళ్లగడ్డ, కడప-కర్నూలు రహదారి, ఎన్.హెచ్. - 18, కందుకూరు రోడ్డు, ఆర్.ఎస్. నెంబరు 384/బి2ఎ1 పైకి వద్ద శ్రీ అట్ల వెంకట సుబ్బారెడ్డికి చెందిన భూమి మరియు వాణిజ్య భవనం యొక్క ఇ.ఎం. దీని విస్తీర్ణం : 0.70 ఎకరాలు. సేల్ డీడ్ నెం. 2296/ 1995 తేదీ 30.08.1995. హద్దులు: తూర్పు: టి.వెంకట సుబ్బయ్య భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: శ్రీ అట్ల వెంకట సుబ్బారెడ్డి భూమి, దక్షిణం: రోడ్డు.

**3).**నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా & ఆళ్లగడ్డ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఆళ్లగడ్డ మండలం & పట్టణం & గ్రామం, గ్రామ హద్దులలో గల ఎ.వి.ఫంక్షన్ హాల్ ప్రక్కన ఉన్న, దిగువ సర్వే నెంబర్లలో ఉండి, శ్రీ అట్ల వెంకట సుబ్బారెడ్డి కుమార్తె Ms. అట్ల జాహ్నవికి చెందిన వ్యవసాయేతర భూమి యొక్క ఇ.ఎం. కొనసాగింపు.

ఆర్.ఎస్.నెం.- విస్తీర్ణం ఎకరాలలో

| | | |
|---|---|---|
| 1) 53/2 పూర్తి : 0.34, | 2) 54/ఎ1 పూర్తి : 0.47, | 3) 54/ఎ3 పూర్తి : 2.95, |
| 4) 54/బి2 పూర్తి : 0.54, | 5) 55/1బి పూర్తి : 1.64, | 6) 55/2బి పూర్తి : 4.47, |
| 7) 56/1 పూర్తి : 0.58, | 8) 57/1 పూర్తి : 5.58, | 9) 376/1 పూర్తి : 3.65, |
| 10) 377/1 పూర్తి : 9.78, | 11) 378 పూర్తి : 0.13, | 12) 379/1 పూర్తి : 0.90, |
| 13) 380 పూర్తి : 0.78, | 14) 381 పూర్తి : 0.48, | మొత్తం విస్తీర్ణం : 32.29. |

సేల్ డీడ్ నెం. : 5066/2011 తేదీ 29.11.2011. హద్దులు: తూర్పు: వెలుగు పాఠశాల రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: అట్ల రుక్మిణమ్మ భూమి, దక్షిణం: కెనాల్ మరియు అట్ల వెంకట సుబ్బారెడ్డి భూమి.

చరాస్తి హైపోథికేషన్ వివరణ దిగువ తెలుపబడింది:

1.దిగువ తెలిపిన సదుపాయాలకు హామీ(Secure)గా సదరు రుణగ్రహీతల స్వంతమైన, డిపాజిట్ చేయబడిన వ్యవసాయ ఉత్పత్తులు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2)లోని నిబంధనల మేరకు మీచే వ్రాసుకోబడిన రుణ దస్తావేజు పత్రాలలోని నియమ నిబంధనల ప్రకారం మొత్తం రూ.1,18,50,747.49 (ఒక కోటి పద్దెనిమిది లక్షల యాభై వేల ఏడు వందల నలభై ఏడు రూపాయల నలభై తొమ్మిది పైసలు) కాంట్రాక్చువల్ రేటుతో తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో పాటు బకాయిలను ఈప్రకటన అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా పూర్తిగా చెల్లించవల్సిందిగా మిమ్మల్ని ఇందుమూలముగా కోరడమైనది. లేనిచో సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని హక్కులను వినియోగిస్తూ పైన తెలిపిన సెక్యూరిటీలను జప్తు చేసుకోవడం మాకు తప్పనిసరి అవుతుంది.

చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు అందిన మీదట, బ్యాంక్ యొక్క సమ్మతి లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీలను విక్రయించుట లేదా వాటితో వ్యవహరించుట నుండి మీరు నిరోధించబడ్డారు / నివారించబడ్డారు.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్13లోని సబ్‌సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.

-మీ విశ్వాసపాత్రులు, అధీకృత అధికారి

గమనిక: 26.12.2023 తేదీ గల డిమాండ్ నోటీసు ననుసరించి ముందుకు పోవుటకు (వ్యవహరించుటకు) బ్యాంకుకు గల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లకుండా ఈ ప్రకటన జారీచేయడమైనది.

# రాష్ట్ర వ్యాప్తంగా పది మంది ఏఓలుగా బదిలీ

**ః- కర్నూలు డిపిఓ ఏఓగాఎస్‌విజయలక్ష్మీ**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః**

పోలీస్ శాఖ పరిపాలనలో భాగంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా పది మంది ఏఓలను బదిలీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కొందరు ఏఓలకు ప్రమోషన్‌తో పాటు బదిలీలు కూడా నిర్వహించడం జరిగిందని ప్రస్తుతం గ్రేహ్యాండ్స్‌లో ఏఓగా పని చేస్తున్న ఎస్ విజయలక్ష్మిని కర్నూలు డిపిఓ ఏఓగా నియమించారు. అయితే గత కొన్ని రోజులుగా ఖాళీగా ఉన్న ఏఓ పోస్టుకు విజయలక్ష్మిని నియమించడం జరిగింది. అదేవిధంగా కడప డిపిఓ ఏఓగా పనిచేస్తున్న ఎన్ జ్యోతిని కర్నూలు డిస్టిక్ కంప్లైంట్ అథారిటీ ఏఓగా నియమించారు. బదిలీ అయిన వారు వెంటనే ఆగస్టు 1న విధుల్లో చేరాలని డిజిపి ఉత్తర్వులు జారీ చేశారు..

## మా పొలాలకు వెళ్ళే పొలం రస్తాను విడిపించండి

**మండల తహశీల్దారును కోరిన కల్లుకుంట రైతులు**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** అమ్మా.. ఎన్నోఏళ్ళ నుంచి మాపోలాలకు రస్తాను పోనీయకుండా ఓ రైతు అడ్డుకుంటున్నాడని అందువల్ల మా రైతులకు రస్తాను విడిపించాలని సోమవారం పెద్దకడుబూరులో స్థానిక తహశీల్దారు కార్యాలయంలో జరిగిన మీకోసం అనే కార్యక్రమంలో కల్లుకుంట గ్రామానికి చెందిన పలు వురు తహశీల్దారు గీతాప్రియదర్శినికి రైతులు తిక్కన్న,తాయన్న రామాంజనేయులు, నరసింహులు,బి.గోవిందఫిర్యాదు చేశారు. అలాగే మా గ్రామం నందు కట్లగేరి నుండి ఉప్పరతాయన్నపొలం వరకు పొలాలకు వేళ్ళాలంటే రస్తా మరింత ఇబ్బందిగా ఉందన్నారు. అదే విధంగా గ్రామంలో పోలం రస్తాను సర్వే చేయించి దానితో పాటు మురుగు కాలువలు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు తహశీల్దారుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జేసీని కలిసిన నగరపాలక కమీషనర్



జేసీ నవ్యకు పుష్పగుచ్ఛాన్ని అందిస్తున్న కమీషనర్

**కర్నూలు క్రైమ్ మేజర్ న్యూస్ :** జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్యను సోమవారం కలెక్టరేట్‌లోని జేసీ ఛాంబర్లో కర్నూలు నగర పాలకకమిషనర్ పి.విశ్వనాథ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ బి.నవ్య నూతన మున్సిపల్ కమీషనర్ పి.విశ్వనాథ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## మట్టివిగ్రహాలను పూజించండి పర్యావరణాన్ని కాపాడండి

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః**

రాబోయే వినాయక చవితి ఉత్సవాలలో మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని బనగానపల్లె ఈ.ఓ సతీష్ కుమార్ రెడ్డి తెలిపారు. వినాయక చవితి సందర్భంగా మండపాలలో ప్లాస్టిక్ మరియు రకరకాల కెమికల్‌తో తయారు చేసిన విగ్రహాలనున ప్రతిష్టించడం వల్ల పర్యావరణానికి హామి కలుగుతుందని ఉచితమైన మట్టితో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్టించాలని కోరారు. బనగానపల్లె పట్టణంలో నా బనగానపల్లె – నా ఆరోగ్యం అందరి బాధ్యత విగ్రహాలను ప్రతిష్టించేటప్పుడు కేవలం మట్టితో చేసే విగ్రహాలు మాత్రమే ప్రతిష్టించాలని కెమికల్ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ రసాయనాలతో చేసిన విగ్రహాలు వాడటం వల్ల పర్యావరణ మనుగడకు నష్టం కలుగుతుందని అందరూ మట్టి విగ్రహాలను పూజించాలని సూచించారు.

సూర్య www.suryaa.com



# కుందూకు పది వేల క్యూసెక్కులకు మించకుండా నీటిని విడుదల చేయండి

**– రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి**

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి నిప్పుల వాగు, వెలుగోడు రిజర్వాయర్ స్పిల్‌వే గేట్లు ఎత్తి గాలేరు ద్వారా కుందూనదికి విడుదల చేస్తున్న నీటిని పదివేల క్యూసెక్కులకు మించకుండా నిలుపు చేసి కుందూనది పరివాహక ప్రాంతంలోని రైతులకు వరదల భయం నుంచి రక్షించాలని రాయలసీమ సాగునీటి సాదన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి అన్నారు. సోమవారం నంద్యాల సమితి కార్యాలయంలో ఉపాధ్యక్షులు వైఎస్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. శ్రీశైలం వెనక జలాల నుంచి కృష్ణా జలాలను రాయలసీమ ప్రాజెక్టులకు తీసుకొని పోవడానికి అవసరమైన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్



మాట్లాడుతున్న బొజ్జా దశరథరామిరెడ్డి

కృష్ణాకుడి ప్రధాన కాలువ బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నిర్మాణాలు పూర్తి సామర్థ్యంతో పూర్తి అయినప్పటికీ రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని వినియోగించుకునే నిర్మాణాలు పూర్తి చేయకపోవడంతో నిర్వహణ పట్ల పాలకుల నిర్లక్ష్యంతో రాయలసీమకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ద్వారా గత 20 రోజులుగా 10 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరిగిందని, ప్రస్తుతం 31 వేలక్యూసెక్కుల స్థాయికి పెంచడంతో కృష్ణా జలాలు నిప్పుల వాగు, గాలేరు నది ద్వారా కుందూనదికి వదలడంతో కుందూ పరివాహన ప్రాంతం వరద ముంపుకు గురవుతుందని అధికారులు ప్రకటన చేయడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాలకులు ఇప్పటికైనా రాయలసీమ అభివృద్ధి పట్ల నిజాయితీతో వ్యవహరించాలని, గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మత్తులు చేపట్టాలని, గోరుకల్లు, గండికోట, మైలవరం రిజర్వాయర్లకు , వెలుగోడు రిజర్వాయర్ నుంచి మద్రాసు కాలువ ద్వారా సామర్థ్యం పెంచడం ద్వార బ్రహ్మసాగర్‌కు శ్రీశైలం రిజర్వాయర్ వరదతో నీటిని నింపి రాయలసీమ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# బీసీలకు చట్టసభల్లో 44 శాతం రిజర్వేషన్‌కు బీజేపీ కృషి చేయాలి



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు ఆత్మీయ సన్మానానికి రావాలని ఆహ్వానపత్రం అందజేస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** బీసీలకు చట్టసభల్లో 44 శాతం రిజర్వాషన్ కల్పించేందుకు బీజేపీ పార్టీ తీర్మాణం చేయాలని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌కు రిజర్వేషన్ పరిరక్షణ సమితి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 3వ తేదీ జరిగే బహుజన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించేందుకు సోమవారం నంద్యాలకు వచ్చిన సందర్భంగా ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌ను మర్యాదపూర్వకంగా ఆర్ఈఎస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆర్‌పీఎస్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు పెరుగు శశివకృష్ణయాదవ్, నంద్యాల జిల్లా కన్వీనర్ బిజినవేముల శ్రీనివాసులు మాట్లాడుతూ రిజర్వేషన్ పరిరక్షణ సమితి, రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కేంద్రంలోని లలిత కళా పరిషత్ నందు ఆగస్టు 3వ తేదీన బహుజన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి రావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌ను కోరడం జరిగిందని అన్నారు. అలాగే బీసీలకు చట్టసభల్లో 44 శాతం రిజర్వేషన్, విద్యా, ఉద్యోగాలలో ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. అనంతరం ఆదోని ఎమ్మెల్యే పార్థసారధిని ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీఎస్ నాయకులు రామకృష్ణ, మనోహర్, శ్రీనివాసులు, తిమ్మయ్య, వెంకటేశ్వర్లు, శీలన్న, తదితరులు పాల్గొన్నారు.

# హెపటైటీస్ పై అవగాహన

**– సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు**




పీజీ వైద్యుడికి వ్యాక్సిన్ వేయిస్తున్న సూపరింటెండెంట్

**కర్నూలు విద్య, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రి ఓల్డ్ వైద్యశాల లెక్చరర్ హాల్‌లో ప్రపంచ హైపటైటిస్ దినోత్సవం జూలై 28న జరుపుకుంటామని, తీవ్రమైన కాలేయ వ్యాధి క్యాన్సర్‌కు కారణమయ్యే కాలేయం వాపు, వైరల్ హైపటైటిస్‌పై వైద్యులతో అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైనల్ పీజీల 300మంది వైద్యులకు హైపటైటిస్ బి వ్యాక్సిన్ ఇచ్చారు. రెండో డోసు ఒక నెల తరువాత ఇస్తున్నట్లు తెలిపారు. హైపటైటిస్ కాలేయానికి సంబంధించిన వ్యాధి వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఇతర కారణాలు ఉండొచ్చు అని, తీవ్రమైన కాలేయ వ్యాధులు క్యాన్సర్‌కు దారితీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాములు, జిఎస్ఎంఓ డాక్టర్ వెంకటరమణ, కెఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ హరిచరణ్, ఎస్‌పిఎం డిపార్ట్‌మెంట్ హెచ్ఓడి డాక్టర్ సుధాకుమారి, కెఎంసి వైస్ ప్రిన్సిపల్ సింధియా శుభప్రద గ్యాస్ట్రోఎంటరాలజీ హెచ్ఓడి డా. మోహన్‌రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగభద్రనదీ ప్రవాహాన్ని అధికారులు పరిశీలన



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం వెనుక భాగంలో ఉన్న తుంగభద్ర నదీ ప్రవాహాన్ని మంత్రాలయం తహశీల్దార్ రమాదేవి, సిఐ రామాంజులు, ఎస్.ఐ శివాంజల్, మాధవరం ఎస్.ఐ విజయ్‌కుమార్ తన సిబ్బందితో పరిశీలించారు. తుంగభద్ర డ్యామ్ నుండి గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడంతో తుంగ భద్ర నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో నదిలోకి భక్తులను అనుమతించొద్దని తమ సిబ్బందికి, మఠం సెక్యూరిటీ సిబ్బందికి ఆదేశించారు. భక్తులు శ్రీ మఠం వారు ఏర్పాటు చేసిన షవర్ల ద్వారానే స్నానాన్ని ఆచరించాలని తెలిపారు. అంతేకాకుండా శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ఉన్న మైకుల ద్వారా భక్తులకు, గ్రామస్థులకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేయించారు. ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. విఆర్‌ఓ భీమయ్య, మఠం సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# బుక్ కీపర్ తొలగింపు పై పొదుపు మహిళల ఆందోళన



సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారిణికి వినతిపత్రం అందజేస్తున్న బుక్ కీపర్లు, సీపీఎం నాయకులు

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** గణేకల్లు గ్రామంలో 18సంవత్సరాలుగా గ్రామ బుక్ కీపర్‌గా తొలగించడం ఏమిటని సీపీఎం జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి లింగన్న, కార్యవర్గ సభ్యులు వీరారెడ్డి, ఎంపిటీసీ లక్ష్మీలు పేర్కొన్నారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద గ్రామ పొదుపు సంఘాల మహిళలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామస్థు అభిప్రాయాన్ని తీసుకోకుండానే, రాజకీయ ఒత్తిడితో లక్ష్మీ నరసమ్మను కొత్త బుక్‌కీపర్‌గా ఆన్‌లైన్‌లో నమోదు చేయడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది వ్యక్తిగత సమస్య కాదని 65 పొదుపు సంఘాల మహిళల ప్రశ్న అన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారులు స్పందిస్తూ, ఐదుగురు ప్రతినిధులచే స్పందన అర్జీ ఇవ్వండని సూచించగా, తాము మొత్తం గ్రామాల తరఫున వచ్చామని అధికారి స్వయంగా వచ్చి హామీ ఇవ్వాలని మహిళలు పట్టుపట్టారు. అనంతరం ఏఓ వసుంధర వచ్చి ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా ధర్నా విరమించారు. అనంతరం వెలుగు ఏపిఎం వీరన్న, వెలుగు సిసి రవి మాట్లాడుతూ, ఆన్‌లైన్‌లో మార్పు జరిగింది. త్వరలో గ్రామ సభ నిర్వహించి సభ్యుల అభిప్రాయంతో నిర్ణయం తీసుకుంటామన్నారు.

# తీవ్రంగా మారిన కొండముచ్చుకోతుల దాడులు

**జలదుర్గం గ్రామంలో భయాందోళనలో గ్రామస్తులు**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** కొండము చ్చు కోతుల దాడులు తీవ్రంగా పరిణామాలను చోటుచేసుకుంటు న్నాయి. నిత్యం గ్రామస్తులపై కొండ`ముచ్చు కోతులు దాడులు చేస్తూ గ్రామప్రజలను తీవ్రంగా గాయప రుస్తున్నాయి. మండల పరిధిలోని జలదుర్గం గ్రామంలో గత నాలుగు రోజుల నుండి కొండముచ్చు కోతుల దాడులు మరింత తీవ్రతరం అయ్యాయి. సోమవారం గ్రామంలో ఒక మహిళపై కొండముచ్చు కోతి దాడి చేసి ఆ మహిళ తలపై పెద్ద రక్తగాయాన్ని చేయగా, మరో 5గురిపై తీవ్రంగా దాడి చేశాయి. కొండముచ్చు కోతులు ఇంతలా గ్రామస్తులపైదాడులు చేస్తున్నప్పటికీ వాటిని అదుపులోకి తీసుకోవడంలో సంబందిత అటవీశాఖ అధికారులు గ్రామంలోని చెట్ల వద్ద, గృహాలపై బోన్లను ఏర్పాటు చేశారు. అయినా కూడా అవి వాటి నుండి తప్పించు



మహిళపై దాడి చేయడంతో తలపై ఏర్పడిన రక్తగాయం

కొని మరీ ప్రజలపై దాడులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. నిత్యం కొండముచ్చు కోతుల దాడిలో పెద్దలు, చిన్నారులు, వృద్దులు తీవ్రంగా గాయాలపా లౌతున్నారు. ఇప్పటికీ గ్రామంలో సుమారు 20 మందికి పైగా కొండ ముచ్చు కోతులు దాడి చేసి గాయా లపాలు చేశాయి. కావున జిల్లా ఉన్నతాధికారులు జలదుర్గం గ్రామాన్ని సందర్శించి కొండముచ్చు కోతుల భారినుండి జలదుర్గం గ్రామ ప్రజలను రక్షించాలని కోరుతున్నారు.

# నదీతీర గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– నదిని పరిశీలించిన అధికారులు**

**కోసిగి మేజర్ న్యూస్ :** కోసిగి మండల నదీతీర గ్రామాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ తెలిపారు. తుంగభద్ర డ్యాంనుండి లక్ష క్యూసెక్కులకు పైగా నీటిని తుంగభద్ర నదికి వదలడంతో నది ఉదృతుంగా ప్రవహిస్తుంది. దీనితో అధికారులు తుంగభద్రనదీ ప్రవాహాన్ని పరిశీలించడం జరిగింది. మళ్ళీ నీటి ప్రవాహం పెరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యస్ఐ హనుమంతరెడ్డి, ఇరిగేషన్ అధికారులు, విఆర్‌ఓ రామంజి, అగసనూరు వీరారెడ్డి, చిర్తనకల్ హనుమప్ప పాల్గొన్నారు.



ఆర్డియస్ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న అధికారులు

# వసంత కుమారి సేవలు అభినందనీయం

**కర్నూలు విద్య, మేజర్‌న్యూస్ :** ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ చంద్రశేఖర్ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో హెడ్ నర్స్‌గా విధులు నిర్వహిస్తూ జూలై నెలలో పదవీ విరమణ తీసుకుంటున్న వసంత కుమారి సేవలు అభినందనీయమని ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ పి చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30సం॥లుగా 38 విభాగాలలో ప్రభుత్వ వైద్యశాలలో సేవ చేసిన వసంత కుమార్‌కి శాలువా కప్పి సత్కరించడం ఆనందనీయమైన సంఘటన అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్డియాలజీ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రశాంత్, డా. కిరణ్ కుమార్ రెడ్డి, కార్డియాలజీ టెక్నీషియన్స్ రమేష్, శివుడు, స్టాఫ్ మంజుల, ఈసీజి టెక్నీషియన్స్ తిరుమలరాజు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగులచవితి వేడుకలు



**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** శ్రావణమాసంలో ఎంతో పవిత్రమైన నాగులచవితి పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం నాగులచవితిని పురస్కరించుకొని ప్యాపిలి పట్టణంలోని మహిళ భక్తురాలు స్థానికంగా ఉన్నటువంటి పుట్టల వద్దకు చేరుకొని భక్తిశ్రద్ధలతో పూజలు చేసి పుట్టలోకి పాలు పోసి వారి మొక్కులను తీర్చుకున్నారు.

సూర్య

మంగళవారం | 29 జూలై 2025

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి



**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నగరంలో సోమవారం ఆయా వీధులలో వెలసిన నాగుల కట్ట, నాగుల పుట్టల వద్ద నాగుపాముల విగ్రహాలు, పుట్టలకు కొబ్బరి గిన్నెలతో పాలు పోసి పాలాభిషేకంతో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పండుగను జరుపుకున్నారు. ప్రధానంగా గణేష్ నగర్‌లోని నాగులకట్ట వద్ద, శ్రీరామ్‌నగర్ నాగుల కట్ట వద్ద, మెడికల్ కాలేజీ సమీపంలో గల నాగుల కట్ట దగ్గర, ఆంజనేయస్వామి దేవాలయ సమీపంలోని నాగుల కట్ట దగ్గర, సాయిబాబా దేవాలయంలో గల నాగుల కట్ట విగ్రహాలకు, సంకల్బాల సమీపంలో గల నాగుల కట్ట పుట్టలకు, కృష్ణా నగర్‌లో గల నాగుల కట్ట వద్ద అలాగే వెంకటరమణ కాలనీలో గల నాగుల కట్టకు భక్తులు వందలాదిగా తరలివచ్చి వరుసలో నిలుచుని పుట్టలో కొబ్బరి గిన్నెలతో పాలు పోసి తులసి దళాలతో నైవేద్యాలు సమర్పించి భక్తిని చాటుకున్నారు. శ్రావణమాసంలో వచ్చే పండుగలో నాగుల పంచమి పండుగ ఒకటి. నాగుల చవితి రోజు నాగుపాములను నాగేంద్ర స్వామిగా భావించి, పూజలు చేస్తారు. పాములు శివుడికి ఎంతో ఇష్టంగా ఉంటాయి కాబట్టి వాటిని దైవంగా భావించి నాగుల చవితి రోజున నిష్టతో పాములను దైవంగా భావించి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం, సాంప్రదాయం. ఉదయాన్నే భక్తులు నిష్టగా ఉండి నాగుల పుట్ట వద్ద నీరు, పాలు, పెరుగు, బట్టలు, గంధం, పువ్వులు, బియ్యం, కుంకుమ, స్వీట్స్ మొదలైన వాటిని నాగదేవతలకు సమర్పిస్తారు. కొత్తగా పెళ్లయిన వారు నాగుల చవితి రోజు జంటగా వచ్చి పాము పుట్టలకు పాలు పోయడం వల్ల వారి జీవితం సుఖమయంగా సాగి సంతానాభివృద్ధి కలుగుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. కార్తీక మాసంలో శుక్లపక్షం తిథిరోజున నాగుల చవితి పండుగను జరుపుకోవడం ఆనవాయితీ. తెలుగు రాష్ట్రాల్లో నాగుల చవితి పండుగ ఎంతో ఆరాధనీయమైన పండుగగా భావిస్తారు. చవితిరోజు సర్పాలకు పూజ చేయడం వల్ల, పాలు పోయడం వల్ల సర్ప దోషాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. గ్రామీణ ప్రాంతాల్లో అనేకమంది రైతులు పంట పొలాల్లో పని చేసేటప్పుడు పాములు నుండి రక్షణ కలిగించి తమ కుటుంబాలు సంతోషంగా ఉండేలా చూడాలని వాటి నుండి తమ కుటుంబాలకు ఎలాంటి హాని రాకుండా చూడాలని నాగదేవతల కట్టల వద్ద పూజలు ఆచరిస్తారు. పంట అభివృద్ధి, సంతాన అభివృద్ధి కలిగేలా చూడాలని, నాగదేవతలకు మొక్కులు తీర్చుకుంటారు. నాగుల చవితి రోజు భక్తిశ్రద్ధలతో నాగదేవతల పురాణాలు వింటే నాగదోషాలు తొలగిపోయి ఇంటిల్లపాది వారంతా సంతోషంగా జీవిస్తారని భక్తుల నమ్మకం.



## విద్యార్థుల్లో భద్రత పెంచేందుకు చర్యలు

**– ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ నివారణకు డ్రోన్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల్లో భద్రతా భావం పెంచేందుకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌లను అరికట్టేందుకు డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘాతో పాటు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. సోమవారం జిల్లాలోని ప్రతి కళాశాల, పాఠశాలల వద్ద శక్తి టీం నిఘాతో పాటు పోలీసులు డ్రోన్‌కెమెరా ద్వారా ఈవ్ టీజింగ్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వారిపై చర్యలు తీసుకునేందుకు నిఘా పెంచినట్లు తెలిపారు. నగరంలోని కెవిఆర్ కళాశాల, మౌర్య ఇన్ వద్దనున్న చైతన్య కళాశాల సమీపంలో ఆకతాయిల ఆట కట్టించేందుకు నిఘా పెంచామన్నారు. మహిళలు, అమ్మాయిలను వేధించే ఆకతాయిలు, అనుమానితులను డ్రోన్‌కెమెరాల ద్వారా గుర్తించి వారిని అదుపులోకి తీసుకునేందుకు వీలుగా చర్యలు చేపట్టామన్నారు. ఇది నిరంతరం కొనసాగుతుందని, ఆకతాయిల ఆట కట్టించేందుకే డ్రోన్ కెమెరాలతో శక్తి టీం పోలీసులతో నిఘా పటిష్టం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ విజయలక్ష్మి, శక్తి టీం సిబ్బంది పాల్గొన్నారు.



కళాశాల వద్ద డ్రోన్‌లతో నిఘా పెంచిన దృశ్యం

## కార్యకర్తల సంక్షేమం, భద్రతే తెదేపా ధ్యేయం – ఎమ్మెల్యే గౌరు



కుటుంబ సభ్యులకు భీమా పత్రాలను అందచేస్తున్న ఎమ్మెల్యే

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం, భద్రతే పార్టీ ధ్యేయమని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. కల్లూరు అర్బన్ 19వ వార్డు ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీకి చెందిన టిడిపి కార్యకర్త గొర్లమాల మద్దిలేటి 3నెలల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో రూ.5లక్షల ప్రమాద భీమా మంజూరు కావడంతో సోమవారం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి భీమా పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ కన్వినర్ పెరుగు పురుషోత్తంరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, వాణిజ్య యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, వార్డు నాయకులు ప్రణీత్ రెడ్డి, కరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపేలా పీ–4

**– జిల్లాకు పుష్కలంగా యూరియా – జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో పీ–4 ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించి పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం జరుగుతుందని జిల్లాలోని అధికారులు సమన్వయంతో పని చేసి పీ–4 లక్ష్య సాదనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో పలు అంశాలపై పలు అంశాలపై అదికారులతో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల భ్రతుకుల్లో వెలుగులు నింపేలా ఎంతో ప్రతిష్టాత్మకంగా పీ–4 కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అధికారులందరూ ఈ కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకొని ముందుకు వెళ్ళాలని అన్నారు. నంద్యాల జిల్లాలో 42,937 బంగారు కుటుంబాలను దత్తత తీసుకొంటుండగా అందులో 41,613 కుటుంబాలు దత్తత తీసుకోవడం జరిగిందని అన్నారు. 1,324 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాల్సి ఉందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని, సీఎంను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్ళాలని అన్నారు. దత్తత తీసుకోవడంలో జిల్లా 6వ స్థానంలో ఉందని, మొదటి స్థానానికి తీసుకొని వచ్చేలా కృషి చేయాలని అన్నారు. జిల్లాలో ఆధార్ బయోమెట్రిక్ అప్డేషన్ త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ 10 ఏళ్ళకు ఒక్కసారి ఆధార్‌ను అప్డేషన్ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం బర్త్ సర్టిఫికేట్ల రిజిస్టేషన్లపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, జిల్లాలో వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో జరిగే కార్యక్రమాలను తప్పకుండా ఆర్‌టీజీఎస్ అప్ లోడ్ చేయాలని అన్నారు. జిల్లాకు 50 వేల టార్గెట్ ఉందని, 2275 డాక్యుమెంట్ల మాత్రమే అప్‌లోడ్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో మంచి మంచి ప్రాజెక్టు లుఉన్నాయని, అప్‌లోడ్ చేసి జిల్లాకు చెందిన టార్గెట్‌ను పూర్తి చేయాలని అన్నారు. ఇక నుంచి కలెక్టర్ కాన్ఫరెన్స్‌కు ఎవరూ ప్రజెంటేషన్ తీసుకురావాల్సిన అవసరం లేదని, ఆర్‌టీజీఎస్ లెన్స్‌లో ఎమి ఇన్ఫర్మేషన్ ఉందో దాన్నే రివ్యూ చేయడం జరుగుతుందని అన్నారు. ఇక నుంచి ప్రతి అధికారి ప్రాజెక్టు వివరాలను తప్పక అప్‌లోడ్ చేయాలని అన్నారు. జిల్లాలో రైతులకు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని, యూరియాను బ్లాక్‌లో అమ్ముతున్నట్లు నెగిటీవ్ వార్తలు వచ్చినట్లైతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. రైతులు అధిక మోతాదులో యూరియాను వాడితే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. పంటకు మూడు బ్యాగ్‌లు సరిపోతాయని, 6,7 బ్యాగ్‌ల యూరియా వాడుతున్నారని అన్నారు. అధిక వాడకంతో ఎన్నో రోగాలు వచ్చే ప్రమాదం ఉందని, ప్రతి రైతుకు, ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కుందూ పరివాహక ప్రాంతాల్లోల 72 గ్రామాలు ఉన్నాయని, వర్షాకాలం ఎక్కువ నీళ్లు వచ్చే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సంక్షేమ వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకొని విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని అన్నారు. ఈ మధ్య ఆళ్ళగడ్డ మండలంలో పడకండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ మండల ప్రాథమిక పాఠశాలను తాను విజిట్ చేయడం జరిగిందని, పాఠశాల మొత్తం మురుగునీటితో నిండి ఉందని అన్నారు. ఉపాధ్యాయులు ఈ పరిస్థితిని చూసి చూడనట్లు వ్యవహరించడం విడ్డూరంగాఉందని అన్నారు. గ్రామంలో ఆదర్శ పాఠశాల అపరిశుభ్రంగా ఉంచడం చాగా బాధాకరంగా ఉందని అన్నారు. ఇక నుంచి ప్రతి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కటి విద్యను అందించాలని కలెక్టర్ సూచించారు.

## త్రైక్వాండో పోటీల్లో దివ్యశ్రీ ప్రతిభ




**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** త్రైక్వాండో పోటీల్లో దివ్యశ్రీ విద్యార్థిని ప్రతిభ చాటినట్లు మాస్టర్ వెంకటేశ్వర్లు, కోచ్ నాగన్నలు తెలిపారు. మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో ఉన్న కాకతీయ ఇం.మీ హైస్కూల్‌కు చెందిన దివ్యశ్రీ విజయవాడలోని రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో ఈ నెల 25వ తేదీ నుండి 27వరకు నిర్వహించిన పదవ జాతీయ స్థాయి పోటీల్లో సిల్వర్ పథకం సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపల్ దేవిక, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి

**– కర్నూలు డిప్యూటీ ఎంపిడిఓ జేమ్స్**



**కర్నూలు జడ్పి, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారిస్తామని కర్నూలు డిప్యూటీ ఎంపిడిఓ జేమ్స్ తెలిపారు. కర్నూలు మండల డిప్యూటీ ఎంపిడిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గ్రామ స్థాయిలో అభివృద్ధి సాధించేందుకు సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను సమన్వయ పరచుకుని పని చేస్తానన్నారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల వ్యవస్థను ఏర్పాటు చేసి స్థానిక ప్రభుత్వాలను బలోపేతం చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించి అందరికి సురక్షితమైన మంచినీటి సదుపాయాలను కల్పించుటకు కృషి చేస్తామన్నారు. వీధి దీపాలు, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక పర్యవేక్షణ కలిగి నీటి సమృద్ధి కలిగిన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామ అభివృద్ధికి సర్పంచ్‌లతో కోఆర్డినేట్ చేసుకుని పని చేస్తామన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్ల నిర్మాణానికి కమిటీలను ఏర్పాటు చేసి ఆదర్శ గ్రామాలుగా పేరు పొందడానికి కృషి చేయాలన్నారు.

## న్యూగెలాక్సీ శానిటరీ వేర్ షాపును ప్రారంభించిన మంత్రి ఫరూక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణం పద్మావతినగర్‌లోని న్యూ గెలాక్సీ శానిటరీ వేర్ షాపును రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, టీడీపీ రాష్ట్ర యువనాయకుడు ఎన్ఎండీ ఫయాజ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నంద్యాల పట్టణానికి ఆధునిక ఫ్లంబింగ్ పరికరాలు, సదుపాయాలతో కూడిన షాపును ప్రారంబించడం సంతోషకరమని అన్నారు. ఫ్లంబింగ్ రంగంలో నూతన ఆవిష్కరణలు నంద్యాలకు తీసుకొని వచ్చేలా ప్రయత్నించిన నిర్వాహకులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో షాపు యజమాని బెండకాయల ఇస్మాయిల్, షెరా కంపెనీ ప్రతినిధులు, ఫ్లంబర్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



షాపును ప్రారంభిస్తున్న మంత్రి ఫరూక్

# సిద్ధాపురం ఎత్తిపోతలను రైతులకు అంకితం చేశాం

- ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి
- గంగాహారతితో సిద్ధాపురంకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే
- ప్రతి సాగుకు సాగునీటిని అందిస్తాం



సిద్ధాపురం ఎత్తిపోతలకు నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**ఆత్మకూరం, మేజర్‌న్యూస్ :** రైతుల సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా వేల ఎకరాలకు సాగునీరందించి వారి కుటుంబాలో ఆనందం నింపాలనే సంకల్పంతో సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతులకు అంకితం చేశామని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం తెలుగుగంగ రిజర్వాయర్ నుంచి సిద్ధాపురం ఎత్తిపోతల పథకానికి రెండు పంప్‌హౌస్‌ల ద్వారా 200 క్యూసెక్కుల నీటిని ఎమ్మెల్యే విడుదల చేశారు. అనంతరం నీటిని విడుదల చేసే ప్రాంతంలో గంగమ్మకు చీరసారె సమర్పించి హారతి నిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆభగవంతున్ని ఆశీస్సులతో శ్రీశైలంతో సహా రాష్ట్రంలోని ప్రాజెక్టులన్ని నిండి జలకలను సంతరించుకున్నాయని అన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రాజెక్టులను సర్వనాశనం చేసిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ఏడా దిలోనే అస్థవ్యవస్థమైన సిద్ధాపురం , వెలుగోడు రిజర్వాయర్ల నిర్వహణకు రూ. 9 ఓట్లు మంజూరు చేయించామన్నారు. సిద్ధాపురం ఎత్తిపోతల పథకం సాగునీటి కాల్వలు, లైనింగ్, హైలెవల్ కేబుల్ తదితర వాటికి రూ.86 కోట్లకు అనుమతులు వచ్చాయన్నారు. రైతులకు సకాలంలో సాగునీటినందిస్తే రైతులకు పంటలు బాగా పండి సిరిపందలతో తులతూగుతారని, దీని ద్వారా రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. సిద్ధాపురం ఆయకట్టు రైతులందరికి సాగునీరందిస్తాం అని రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామి మేరకు తూమును నిర్మించి మరో ఐదు ఎకరాలకు సాగునీరందిస్తామన్నారు. రైతుల చిరకాల వాంచ అయిన సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతులకు అండగా నిలిచామని అన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో సాగునీరందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల నిర్మూలన కోసమే పీ- 4 విధానం అమలు

- పీ -4 విధానంలో భాగస్వామ్యులు కావాలి
- కలెక్టర్ పి.రంజిత్ బాషా




మాట్లాడుతున్న కలెక్టర్ పి రంజిత్ బాషా

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** పేదరిక నిర్మూల కోసమే రాష్ట్ర ప్రభుత్వం పి4 విధానం అమలు చేస్తుందని, పేదలను ఆదుకునేందుకు పి4 విధానంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రణాళిక శాఖ ఆద్వర్యంలో పి4 విధానం అమలుపై విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, వైద్యులు, కళాశాలల యజమాన్యాల ప్రతినిధులు, స్వచ్ఛంధ సేవా సంస్థల ప్రతినిధులు తదితరులతో భాగస్వామ్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో అవసరంలో ఉన్న వారికి సాయం చేయడం పుణ్యకార్యం అని, ఈ అవకాశం పి4 విధానం ద్వారా లభిస్తోందన్నారు. మనందరం ఎప్పుడో ఒకప్పుడు సాయం పొందినవారయి ఉంటామని కలెక్టర్ గుర్తు చేశారు. మనం చేసే చిన్న సాయం అవసరంలో ఉన్న కుటుంబానికి ఎంతో ఆసరా ఇస్తుందన్నారు. పి4 కార్యక్రమాన్ని మార్చి 30వ తేదీన ముఖ్యమంత్రి ప్రారంభించారని ఆగస్టు 15వ తేదీలోపు రాష్ట్రంలో 15 లక్షల మంది బంగారు కుటుంబాల దత్తతను లక్ష్యంగా నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలో కనీసం తినడానికి తిండి కూడా లేని వారు, ఆర్థికంగా, ఆరోగ్య పరంగా, విద్య పరంగా వెనుకబడిన కుటుంబాలను జిల్లాలో సర్వే చేసి 64వేల కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించడం జరిగిందన్నారు. బంగారు కుటుంబాలను అభివృద్ధి చేసే వారిని మార్గదర్శులుగా పేర్కొనడం జరుగుతుందని, ఇప్పటివరకు 22వేల కుటుంబాలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శులుగా ముందుకొచ్చారన్నారు. బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకోవడం అంటే ఆర్థికంగా సాయం చేయనక్కర్లేదని, ఆ కుటుంబంలో ఉన్న వారికి నైపుణ్య సామర్థ్యాలను చేయక్కర్లేదని ఆ కుటుంబంలో ఉన్న వారికి నైపుణ్య సామర్థ్యాలను పెంపొందించడం, భవిష్యత్తు అవసరాలు ఎంచుకోవడం లాంటి అంశాల్లో కూడా సాయం చేయవచ్చని కలెక్టర్ వివరించారు. ఇప్పటికే పలువరు మార్గదర్శులుగా ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని వారిని, అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో జిల్లాలో పేదరిక నిర్మూలన కోసం ముందుకు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పి4 పాలసీకి సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే కలెక్టరేట్‌లోని సిపిఓ కార్యాలయంలో 9440758201, 9441174933, 8125367303లను సంప్రదించాలన్నారు. సమావేశంలో పలువురు మాట్లాడుతూ ఇది మంచి కార్యక్రమమని పేదలను ఆదుకునేందుకు తమవంతు సాయం చేస్తామని తెలిపారు. సమావేశంలో జెసి డా.బి నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సి వెంకట నారాయణమ్మ, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓలు సందీప్ కుమార్, భరత్, విద్యావేత్తలు, పారిశ్రామిక వేత్తలు, వైద్యులు, స్వచ్ఛంధ సేవా సంస్థలు తదితరులు పాల్గొన్నారు.

# జగదేక సుందరి పద్యనాటకానికి నాలుగు బహుమతులు



**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** తిరుపతి అభినయ ఆర్ట్స్‌లో ఈ నెల 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి పద్య నాటక పోటీలలో కర్నూలు టీజీవి కళాక్షేత్రానికి చెందిన జగదేక సుందరి పద్య నాటకానికి నాలుగు బహుమతులు లభించినట్లు దర్శకులు పత్తి ఓబులయ్య సోమవారం తెలిపారు. ఫలితాలు ఆదివారం రాత్రి తిరుపతిలో ప్రకటించారని ఇందులో జగదేక సుందరి సామ పద్య నాటకానికి ఉత్తమ జ్యూరీ అవార్డుతో పాటు ఉత్తమ నాయకురాలు, సురభి ప్రభావతి ఉత్తమ హాస్య నటి హసీనా ఉత్తమ ఆహార్యం సి శ్రీనివాసులకు లభించాయన్నారు. అవార్డు లభించిన కళాకారులను కార్యదర్శి మహమ్మద్ మియా కార్యవర్గ సభ్యులతో పాటు ఇతర కళాకారులు అభినందించారు.

# కమీషనర్‌ను కలిసిన కెపియస్ అధినేత శ్రీహర్ష



కమీషనర్ విశ్వనాథ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న శ్రీహర్ష

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్‌ను కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం శ్రీహర్ష మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కమీషనర్‌కి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నగరాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని శ్రీహర్ష పేర్కొన్నారు.

# బాధితుల వినతులను త్వరగా పరిష్కరించాలి

– ఉమ్మడి కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి

**నంద్యాల నూనెపల్లె, మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి వచ్చిన వినతులను త్వరగా పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు ఉమ్మడి కర్నూలు జిల్లా కలెక్టర్ రంజీత్ బాష సూచించారు. సోమవారం ఉమ్మడి కర్నూ లు జిల్లా కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో కర్నూలు జిల్లా కలెక్టర్ రంజీత్ బాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన బాధితుల వినతులకు అన్ని శాఖల అదికారులు వారి సంబంధిత శాఖల ద్వారా త్వరగా పరిష్కారం చూపాలని అన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో కొందరు ప్రభుత్వ ఉ ద్యోగుల బదిలీల్లో అర్హులకు న్యాయం జరగలేదని, గోందిపర్ల గ్రామం లో భూమి సమస్య పరిష్కారం చూపేలా కలెక్టర్ చొరవ చూపాలని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు.

# ప్రజలను మోసం చేయడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుంది

– వైకాపా జిల్లా అధ్యక్షుడు ఎస్‌వి.మోహన్ రెడ్డి




మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్ రెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** మాయమాటలు చెప్పి అధికారం చేపట్టి ప్రజలను మోసం చేయడంలో కూటమి ప్రభుత్వం అన్ని వేళలా ముందుం టుందని మాజీ ఎమ్మెల్యే, వైకాపా కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్‌వి మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని వైకాపా జిల్లా కార్యాలయం నందు బాబు షూరిటీ మోసం గ్యారెం టీ పోస్టర్లను మాజీ కెడిసిసి బ్యాంక్ చైర్మన్ విజయ మనోహర్, వైకాపా కార్పొరేటర్లతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో నాయకుడు అనే వాడు సేవ చేసేందుకు తపన పడతారని అయితే అందుకు విరుద్ధంగా కూటమి ప్రభుత్వ నాయ కులు మోసం చేసేందుకు తపన పడుతుంటారని అన్నారు. ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజా సంక్షేమం కొరకు వైసిపి పార్టీ ముందుంటుందన్నారు. అనంతరం విజయ మనోహరి మాట్లాడుతూ ఆడబిడ్డలకు ప్రతిఒక్కరికి రూ.1500లు చెల్లిస్తానని, ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తానని చంద్రబాబు ఎన్నికల ముందు వాగ్దానం చేసి ఇప్పుడు వాటిని పక్కన పెట్టడం సిగ్గు చేటన్నారు. వైసిపి కార్పొరేటర్లు మునెమ్మ, రాజేశ్వర రెడ్డి, షేక్ అహ్మద్, కృష్ణకాంత్, వాసు, సీనియర్ నాయకులు, అనుబంధ విభాగం అధ్యక్షులు, వార్డు ఇంచార్జ్‌లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్సింగ్ అభివృద్ధికి సహకరిస్తాం



వైస్ చాన్సలర్‌కు స్వాగతం పలుకుతున్న నర్సింగ్ కళాశాల అధ్యాపకులు

**కర్నూలు విద్య, మేజర్‌న్యూస్ :** కాలేజీ ఆఫ్ నర్సింగ్ అభివృద్ధికి సహకరిస్తామని ఎన్‌టిఆర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ బిఎస్సి నర్సింగ్ ఎంఎస్సీ నర్సింగ్ విద్యార్థులు రీసెర్చ్ విభాగంలో ముందుకు వస్తే విధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. నర్సింగ్ కళాశాలల అభివృద్ధికి సహకరిస్తామని, విదేశాల్లో నర్సింగ్ విద్యకు మంచి అవకాశాలు ఉన్నాయని, ప్రతి విద్యార్థి ప్రతిభను మెరుగుపరుచుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నర్సింగ్ కళాశాలను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ పద్మావతి అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చట్టపరిధిలో సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

:– కమీషనర్ విశ్వనాథ్



ప్రజా సమస్యలు వింటున్న కమీషనర్ విశ్వనాథ్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** చట్ట పరిధిలో సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, చిన్న చిన్న సమస్యల కోసం ప్రజలను పదేపదే తిప్పుకోవద్దని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ప్రజలతో ఆయన ప్రత్యక్షంగా అర్జీలను తీసుకుని సమస్యలు తెలుసుకున్నారు. చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉద్యోగులను ఆదేశించారు. చట్ట పరిధికి లోబడి సమస్యను పరిష్కరించాలని అందుకు విరుద్ధంగా ఏవైనా ఉంటే అర్జీదారుడికి స్పష్టంగా వివరించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 23అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, లీలా ప్రసాద్, మనోహర్ రెడ్డి, టిపిఆర్ఓలు వెంకటలక్ష్మి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత ప్రాంతాలు గుర్తింపు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** నంద్యాల ఎస్పీ అది రాజ్ సింగ్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ సూచన మేరకు ఆళ్లగడ్డ రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి పర్యవేక్షణలో, ఎస్సై సురేష్ క్యూఆర్టీ సిబ్బంది మరియు స్టేషన్ సిబ్బందితో కలిసి చాగలమర్రి మండలంలోని వివిధ ప నిషేధిత ప్రాంతాలలో నిఘా పెట్టాము. బుగ్గ రస్తా సమీపంలోని బహిరంగ ప్రాంతం, లాల్ స్వామి దర్గా శివార్లు, కలుగోట్ల పల్లెకు వెళ్లే రహదారి మరియు చింతల చెరువు సమీపంలోని భైరవ గుండాల స్వామి పరిసరాలు, ముఖ్యంగా తెలుగు గంగ కాలువ గట్టు వెంబడి ఉన్నాయి. బహిరంగంగా మద్యం సేవించడం మరియు అనుమానాస్పద కార్యకలాపాలలో పాల్గొనే వ్యక్తులను గుర్తించడంపై ఈ ఆపరేషన్ దృష్టి సారించింది. ఈ ఆపరేషన్ సమయంలో ఇంటెన్సివ్ నిఘా కోసం డ్రోన్‌ను


డ్రోన్ కెమెరాతో నిఘా ప్రాంతాలను గుర్తించిన దృశ్యం

మోహరించారు. బహిరంగంగా మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా – మాజీ ఎమ్మెల్యే కాటసాని

**– వెలగటూరులో బాబూ ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం**

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెలగటూరు గ్రామంలో బాబూ షూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ తప్పుడు వాగ్ధా నాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏమి చేయడంలేదని, ప్రజలకు ఈ ప్రభుత్వంపై ఇప్పటికే విరక్తి వచ్చిందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరికీ న్యాయం జరగడంలేదని, రైతులకు సరైన గిట్టుబాటు ధరలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో జగన్ చేసిన మంచి కార్యక్రమాలను ఓర్వలేక రక


మహిళలకు పాంప్లేట్లు అందిస్తున్న కాటసాని రామిరెడ్డి

రకాల ఆరోపణలు చేసిన చంద్రబాబు సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను నిలువునా మోసం చేశారని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింది అందాల్సిన డబ్బులు ఇవ్వడంలో చంద్రబాబు మోసాలను రైతులు గమణించారని అన్నారు. కోవెలకుంట్ల మండలంలో మంత్రి ఆధ్వర్యంలో అవినీతి పెరిగిపోయిందని అన్నారు. ఎక్కడ చూసినా పేకాట క్లబ్‌లు, బెల్ట్ షాపులతో ప్రజలు పూర్తిగా విసుగెత్తి పోయారని అన్నారు. కుందూ వెంట అక్రమంగా మట్టి తరలిస్తూ టీడీపీ నాయకులు సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. తమ కార్యకర్తలపై, నాయకులపై అక్రమ కేసులు పెడితే బయపడే ప్రసక్తే లేదని అన్నారు. చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైసీపీకి రానున్న ఎన్నికల్లో మళ్లీ పూర్వవైభవం తెచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని కాటసాని రామిరెడ్డి పిలుపునిచ్చారు. ఇంటింటా తిరిగి చంద్రబాబు ఇచ్చిన వాగ్ధానాలపై ప్రజలకు పాంప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెలగటూరు సర్పంచ్ ఎల్‌వీ సుధాకర్‌రెడ్డి, వైసీపీ నాయకులు మాధవ్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర హర్షవర్ధన్‌రెడ్డి, భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, అమడాల శంకరయ్య, లక్ష్మిరెడ్డి, షేనారెడ్డి, వల్లంపాడు రామిరెడ్డి, మోహన్‌రెడ్డి, చికేపల్లె ప్రసాద్‌రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగులకట్టకు పాలు పోసిన నవ వధువులు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో నాగుల చవితి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల వ్యాప్తంగా నూతన వదువరుల జంటలు పెళ్లినాటి వస్త్రాలు ధరించి నాగుల కట్టలకు పాలు పోసి మొక్కులు తీర్చుకొన్నారు. అనాదిగా వస్తున్న సంప్రదాయం పల్లెలో నేటికీ అచరించడం శుభపరిమాణం ఇలా చేయడం వల్ల నూతన వాదువరులకు మంచి జరుగుతుందని తెలిపారు.


నాగుల కట్టకు పాలు పోస్తున్న నూతన వధువులు

# ఘనంగా నాగులచవితి వేడుకలు


పుట్టలో పాలు పోస్తున్న భక్తులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో, మండలంలోని గ్రామాలలో సోమవారం నాగులచవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ అమృత లింగేశ్వర స్వామి ఆలయంలో, పడకండ్లలో శ్రీ వీరభద్ర స్వామి ఆలయ అవరణంలో ఉన్న పుట్టలలో అధిక సంఖ్యలో మహిళలు తరలి వచ్చి పులు పోశారు. నూగులపిండి, చల్లపిండిలను నైవేద్యంగా సమర్పించారు. పిల్లా పాపలతో వెళ్లి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. అలాగే పట్టణ శివారులో ఉన్న కాసింతల ఆలయం వద్ద, శ్రీ కోదండ రామాలయం, లింగందిన్నె రోడ్డులో ఉన్న నగులకట్టలకు పసుపుతో ప్రత్యేకంగా అలంకరించి వత్తుల మాలలతో, పూలమాలతో అలంకరించారు. అనంతరం నాగులకు పూజలు నిర్వహించారు.

**రామతీర్థం పుట్టలమ్మ క్షేత్రంలో :** మండలంలో పుణ్య క్షేత్రమైన శ్రీ రామతీర్థం పుట్టలమ్మ ఆలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయంలో కొలువు దీరిన పుట్టలమ్మ అమ్మవారికి భక్తిశ్రద్దలతో పుట్టలోపాలుపోసి నూగుల పిండి, చల్లపిండిలను నైవేధ్యంగా సమర్పించారు. అనంతరంఆలయం చుట్టూ ప్రదక్షిణలుచేశారు. త్రేతాయుగంలో పరశురాముడు స్వయంగా ప్రతిష్టించిన పరాసురామేశ్వరస్వామిని, పార్వతీదేవి అమ్మవారిని భక్తు లు దర్శించుకొని పూజలు చేశారు. కొండపైన కొలువుదీరిన శ్రీ యోగనంద నరసింహస్వామిని, లక్ష్మీదేవిని దర్శించుకున్నారు. ఈఓ సాయిజయచంద్రరెడ్డి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

# సీమను రత్నాల సీమగా మార్చడమే బీజేపీ లక్ష్యం

(మొదటిపేజి తరువాయి..)

భాగంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రెండవరోజు నంద్యాల జిల్లాలో పర్యటించారు. ఆయన రాక పురష్కరించుకొని నంద్యాల జిల్లా కేంద్రం కాషాయమయమైంది. మాధవ్ తన పర్యటనలో మన మార్క్‌ను చూపించారు. ముందుగా చాయ్‌పై చర్చ పేరుతో ప్రజలతో మమేకమయ్యారు. బ్రహ్మనందీశ్వరస్వామి దేవాలయం ప్రాంతంలో టీ త్రాగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలును ప్రజల నుంచి తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత నంద్యాల బీజేపీ జిల్లా కార్యాలయం నుంచి శోభాయాత్ర సాగింది. పద్మావతినగర్ ఆర్చి మీదుగా నంద్యాల జిల్లా కార్యకర్తల సమావేశ వేదిక అయిన సౌజన్య ఫంక్షన్ హాల్ వరకు సాగింది. నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవనందుల ప్రాంతమైన నంద్యాలకు రావడం సంతోషంగా ఉందన్నారు. బీజేపీలో సామాన్య కార్యకర్త సైతం జిల్లా అధ్యక్షులు మొదలుకొని దేశ ప్రధాని, రాష్ట్రపతులుగా అవకాశం కల్పిస్తుందన్నారు. క్రమ శిక్షణ, పట్టుదల, అకుంటిత దీక్ష ఉంటే ఏదైనా సాధ్యం అనేందుకు ప్రధాని మోడీ నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు. 11 సంవత్సరాల సుపరిపాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. సీమ హక్కులను గౌరవించామన్నారు. కర్నూలు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామన్నారు. నూతన విధానంతో స్క్రాప్ నుంచి స్టీల్ తయారు చేసే ఆలోచన చేస్తుందన్నారు. 14,15 ఫైనాన్స్ నిధులతో అభివృద్ధి జరుగుతుందన్నారు. తెల్ల దొరలను గడగడలాడించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నడచిన ప్రాంతమని కొనియాడారు. ఛత్రపతి శివాజీ భవానీ మాత అనుగ్రహం కోసం శ్రీశైలంలో అమ్మవారు అనుగ్రహించి ఖడ్గాన్ని బహుకరించిన ఘటనను గుర్తు చేశారు. దేశంలో ఆర్థిక వృద్ధి 3వ స్థానానికి వచ్చిందన్నారు. మనం భారతీయులమని చెప్పుకోవడానికి కారణం ప్రధాని మోదీ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సీమ నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ట్రిబ్యునల్, నిఖర జలాలు, నీటి హక్కులను అభ్యంతరాలను స్వాగతిస్తూ ఎవరికి ఇబ్బందులు కలుగకుండా చూస్తామన్నారు. ఈ సమావేశంలో సీమ జోనల్ ఇన్‌చార్జి వెంకట శివ నారాయణ, నంద్యాల జిల్లా ఇన్‌చార్జి రమేష్ నాయుడు, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, జాతీయ కౌన్సిల్ సభ్యులు మేడా మురళీధర్, విజయవాడ జిల్లా ఇన్‌చార్జి నరసింగరావు, సీనియర్ నేతలు షబానా, ఇంటి ఆదినారాయణ, లింగన్న, వంశీ, మిట్ట, సురేష్, శివకృష్ణ యాదవ్, కశెట్టి చంద్రశేఖర్, గోపాల కృష్ణమూర్తి, కిరణ్, చంద్రమౌళితోపాటు నంద్యాల జిల్లా మాజీ అధ్యక్షులు డా. శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శివారెడ్డి, నంద్యాల జిల్లా కమిటి సభ్యులు పాల్గొన్నారు.

**నంద్యాలను బీజేపీ కంచుకోటగా మాత్రమే ధ్యేయం.. సీమ నేతలు బొజ్జలు పెంచారు – అభివృద్ధి మరిచారు .. నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలి..కుటుంబం కోసం కష్టపడిన విధంగా పార్టీ కోసం కష్టపడతాం ..లక్ష సభ్యత్వాలకు కృషి చేసిన కార్యకర్తలకు పాదాభివందనం – నంద్యాల బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు :** నంద్యాల


మాట్లాడుతున్న నంద్యాల బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు

జిల్లాను బీజేపీ కంచుకోటగా మార్చడమే ధ్యేయమని నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు అన్నారు. రాయలసీమ నేతలు బొజ్జలు పెంచారే తప్ప అభివృద్ధిని మరిచారని ధ్వజమెత్తారు. జిల్లాలో నామినెటెడ్ పదవుల్లో అర్హులైన వారికి అవకాశం కల్పించాలని కోరారు. కుటుంబ అభివృద్ధి కోసం కష్టపడే విధంగా పార్టీ కోసం కష్టపడతామన్నారు. లక్ష సభ్యత్వాల కోసం కృషి చేసిన కార్యకర్తలకు ఆయన పాదాభివందనం చేశారు. నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సీమకు రావడం సంతోషంగా ఉందన్నారు. బీజేపీ రథసారథి మాధవ్ రాష్ట్రంలో పార్టీని విజయపథం వైపు నడిపిస్తారని ఆశిస్తున్నామన్నారు. నంద్యాల జిల్లాలో శాశ్వత అభివృద్ధికి కృషి చేయాలన్నారు. నంద్యాల జిల్లాను స్పిచ్‌వల్ హబ్‌గా చేయాలన్నారు. అమెరికా అధ్యక్షులు కావాలన్నా మోది ప్రచారం చేయాల్సిన పరిస్థితి కనిపిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్తల సైనికుల్లా పని చేయాలన్నారు. పార్టీని గెలిపించే సత్తా కార్యకర్తలకు ఉందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర పాలనలో భాగస్వామ్యులైన రాయలసీమ ప్రజా ప్రతినిధులు బొజ్జలు పెంచారే తప్ప అభివృద్ధిని విస్మరించారని అన్నారు. నంద్యాల నుంచి రాష్ట్రపతి, ప్రధాన మంత్రులు ఎన్నికైన అభివృద్ధి జరగలేదన్నారు. దేశంలో 20కోట్ల సభ్యత్వాలుఉన్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. గత పాలకుల వల్ల రాష్ట్రం అపశయమీద ఉంటే బీజేపీ గతఎన్నికల్లో ఆదుకుందన్నారు.

**నంద్యాలలో బీజేపీ పై నమ్మకం పెరిగింది..అభిరుచి మధు సారథ్యంలో పార్టీ అభివృద్ధి ..కార్యకర్తలకు భరోసా ఇచ్చే నాయకుడు మాధవ్ – ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి :** రాయలసీమలోని నంద్యాలలో బీజేపీ పై


మాట్లాడుతున్న ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి

నమ్మకం పెరిగిందని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు సారథ్యంలో పార్టీ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కార్యకర్తల గుండె చప్పుడు వినే అధ్యక్షుడు మనకు బీజేపీ అధిష్టానం అందించిందన్నారు. కార్యకర్తలకు ఆయన భరోసా ఇచ్చే నాయకుడన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనలో భాగంగా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్తగా పార్టీలోకి వచ్చిన అభిరుచి మధు పార్టీ విధి విధానాలను గౌరవిస్తున్నారన్నారు. ఒకవైపు కార్యకర్తలను బలోపేతం చేస్తూ మరో వైపు పార్టీ కోసం కష్టపడి అధ్యక్ష స్థాయికి చేరుకున్నారన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సీమలోని తొలి గడపలో అడుగు పెట్టి రెండవ అడుగు నంద్యాలలో పెట్టారన్నారు. సీమలో పార్టీ బలోపేతానికి రావడం సంతోషంగా ఉందన్నారు. నంద్యాలలో మంచి కార్యకర్తలు ఉన్నారని, క్రమశిక్షణ, పట్టుదల ఖచ్చితంగా కనిపిస్తుందన్నారు.


మాట్లాడుతున్న రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్


నంద్యాలలో శోభాయాత్ర దృశ్యం

## గంజహళ్లి చెక్ డ్యాంలకు రక్షణ కల్పించాలంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** గంజహళ్లి మల్లెల వంక వాగులో భూగర్భజలాలు పెరగడం కోసం నిర్మించిన చెక్ డ్యామ్లకు రక్షణ కల్పించాలని కోరుతూ గంజహళ్లి గ్రామానికి చెందిన మూగి నాగేంద్రప్ప సోమవారం కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్బంగా వారు విలేక రులతో మాట్లాడుతూ మల్లెల వంక వాగులో వర్షంపు నీరు వృధాగా పోకుండా పరిసర ప్రాంత పంట పొలాలలో బోర్లు, బావులలో భూగర్భ జలాలు పెరగడం కోసం ప్రభుత్వం 2015లో రూ.2కోట్లతో మూడు చెక్ డ్యామ్లను నిర్మించింది. దీంతో పరిసరప్రాంతాలలోని బావులు, బోర్లకు నీరు అందేవి.దీంతో వందలాది ఎకరాలలో పంటల సాగుకు అనుకూలంగా మారి తాగునీటికి కూడా ఎంతో సౌలభ్యంగా ఉంది. అయితే ఇటీవల గ్రామానికి చెందిన కొంత మంది స్వార్థపరులు చ్యెరీమ్ను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గత రెండు రోజుల క్రితం మూడు చెక్ డ్యామ్లను పడగొట్టేందకు ఎక్స్కవేటర్‌తో ప్రయత్నాలు చేశారు. అయితే కొంత మంది రైతులు అడ్డుకోవడంతో వారు వెళ్లిపోయారు. అధికార బలంతో కొంతమంది మళ్లి అదే ప్రయాత్నాలు చేస్తున్నారు. కావున జిల్లా కలెక్టర్ స్పందించి చెక్డ్యామ్లను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్లాట్లకు దారి చూపాలని సబ్ కలెక్టర్ కు వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఏఎస్ఆర్ (రవిరెడ్డి)వెంచర్ ప్లాట్ల కొనుగోలుదారులు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** మా ప్లాట్లకు వెళ్ళే దారి చూపాలి అంటూ పలువురు ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు విన్నవించుకున్నారు. ఎన్.హెచ్ 167 (నూతన బైపాస్ రోడ్డు) రోడ్డుకు ఆనుకుని ఉన్న ఏఎస్ఆర్(రవిరెడ్డి) ఇన్ఫ్రా వెంచర్ కు చెందిన ప్లాట్లకు వెళ్లేందుకు మార్గాన్ని చూపించాలని కోరుతూ 35మంది ఆ ప్లాట్ల కొనుగోలుదారులు సోమవారం సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. దాదాపు 45 ప్లాట్లు ఉన్న ఈ వెంచర్ ప్రక్కన నేషనల్ హైవే (బైపాస్ రోడ్డు)రోడ్డు రావడంతో దారి లేకుండా పోయిందని వాపోయారు. చొరవ తీసుకొని ఎన్.హెచ్ రోడ్డు ఉన్నత అధికారులతో మాట్లాడి తమకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్ కు వారు విజ్ఞప్తి చేశారు.

## నేడు పోలకల్ శింగరయ్య స్వామి జన్మదిన రథోత్సవం

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామంలో నేడు శ్రీశ్రీశ్రీ శింగరయ్య స్వామి 186వ జయంతి రథోత్సవం నిర్వహించనున్నారు.ఈసందర్బంగా మంగళవారం సాయంత్రం 6గంటలకు స్వామి రథోత్సవం అనంతరం పల్లకి ఉత్సవం,శోభయాత్ర ఇదేరోజు రాత్రి అఖండ భజనలు,దర్మిక ఉపన్యాసములు,అన్నమాచార్య కీర్తనలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని శింగరయ్య స్వామి రథోస్తావ కమిటీ తెలిపారు.స్వామి జన్మదిన రథోస్తావ వేడుకకు భక్తులు వేలాదిగా తరలిరావాలని కమిటీ బృందం తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** పవిత్ర శ్రావణ మాసం నాగుల చవితి వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో నియమనిష్టలతో జరుపుకున్నారు. వేకువజాము నుంచి మహిళలు స్నానాలు ఆచరించి ఇంటి ముంగిట కల్లాబు చల్లి , ముగ్గులతో అలంకరించి పూజా కార్యక్రమాలను చేశారు. పట్టణం, గ్రామాలలో పుట్టలు, నాగుల కట్టల వద్ద అధిక సంఖ్యలో పాల్గొని పాలు పోసి చలిపిండి , నువ్వుల లడ్లు, గుగ్గుళ్లు తదితర పిండి వంటలను స్వామి వారికి సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. నాగదేవత కోరికలు తీర్చమంటూ పాడి పంటలు పాగా పండాలని ఆయురారోగ్యాలతో సకల సంపదలు చేకూరాలని దీవించవయ్యా అంటూ ఒక్క పొద్దులతో నైవేద్యాలను సమర్పించారు.


పుట్టకు పూజలు చేస్తున్న మహిళలు

## ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజం


కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గంగుల నాని

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజమని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిశోర్ రెడ్డిలు అన్నారు. సోమవారం వైకాపా అధ్యక్షులు వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని క్రిష్టిపాడు, చాకరాజు వేముల గ్రామాలలో సోమవారం ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిశోర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఇంటింటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమాలు ప్రారంభిం చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక మోసం చేయడం చంద్రబాబు నైజమని ప్రజలను నమ్మించి మోసం చేయడంలో చంద్రబాబు మరియు అతని ఎమ్మెల్యే ఆరితేరారని ఆయన అన్నారు. చంద్రబా బునాయుడు చేసిన మోసాలను ప్రజలు గమనించాలని గుర్తు చేస్తూ వైకాపా విడుదల చేసిన క్యూ.ఆర్ కోడ్‌ను ప్రజలతో స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను తెలుసుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిశోర్ రెడ్డి, క్రిష్టిపాడు గ్రామ సర్పంచ్ శివరామిరెడ్డి, వైస్ సర్పంచ్ మహేష్ , వైసీపీ నాయకులు పల్లె శంకర్ రెడ్డి, భూమా చెంచి రెడ్డి, మోహన్ నాయుడు, లక్ష్మికాంత రెడ్డి, భూమా శ్రీనివాస రెడ్డి, బొయిన శ్రీనివాసులు యాదవ్, కాకనూరు మనోహర్ రెడ్డి, బాసిరెడ్డి లక్ష్మి రెడ్డి, వైసీపీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మా కాలనీకి త్రాగునీరు అందించండి..గామస్తుల వినతి

**-ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బెళగల్ గ్రామస్తుల వినతి**

**సి.బెళగల్,మేజర్‌న్యూస్ :**సి.బెళగల్ నాయుడు కాలనీవాసులు తాగునీరు అందించాలని ఎంపీడీఓ రాణెమ్మకు వినతిపత్రం అందించారు.మండలంలో సోమవారం అధికారులు పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించి ప్రజలనుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్బంగా మూపై ఏండ్లుగా నివాసం ఉంటున్న60కుటుంబాలకు త్రాగునీరు సౌకర్యం లేదని ఇప్పటిపకైన త్రాగునీరు అందించాలని బెళగల్ నాయుడు కాలనీ వాసులు ఎంపీడీఓకు వినతిపత్రం అందించారు.అదేవిదంగా సచివాలయం సిబ్బంది గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి సేవలు అందించి అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని మారందొడ్డి గ్రామస్థులు ఎంపీడీఓకు వినతిపత్రం అందించారు. నెలనెల జీతాలు అందడం లేదని మా కుటుంబాలు ఆర్థికంగా చాల ఇబ్బందులు పడుతున్నామని అందుకు నెలనెల జీతాలు ఇచ్చి ఆదుకోవాలని స్వచ్ఛ శ్రామికులు ఎంపీడీఓను వేడుకొన్నారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ మా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కారించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపీడీఓ రాణెమ్మ, డిప్యూటీ తహసీల్దార్ పురుషోత్తమ్ముడు, డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి,ఆర్డబ్లీవ్ఎస్ ఏఈ గోనెనాయక్, హౌసింగ్ ఏఈ సుమంత్,ఆర్ఐ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.


ఎంపీడీఓ కు వినతిపత్రం అందిస్తున్న బెళగల్ గ్రామస్థులు

## ఆదోని నుంచి ఉరుకుందకు స్పెషల్ బస్సులు

- **ఆర్టీసీలో అవసరమైనప్పుడు సేవలు అందించేందుకు ఆన్-కాల్ డ్రైవర్లకు ఆహ్వానం**
- **ఆదోని ఆర్టీసీ డిపో మేనేజర్ రఫీక్ వెల్లడి**

**ఆదోనిటౌన్, మేజర్‌న్యూస్:** శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా ఆదోని నుంచి ఉరుకుందకు ప్రత్యేక బస్సు సర్వీసులను ప్రారంభించినట్లు ఆదోని ఆర్టీసీ డిపో మేనేజర్ రఫీక్ తెలిపారు. సోమవారం ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ నెల 25వ తేదీ నుంచి ఆగష్టు 23వ తేదీ వరకు అందుకు తగిన బస్సులను ప్రతిరోజు ఉదయం నుంచి రాత్రి వరకు నడుపుబడతాయని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆదోని ఆర్టీసీ డిపో సంస్థకు ఆన్ కాల్ డ్రైవర్లుగాఅవసరమైనప్పుడు సేవలు అందించేందుకు ఆసక్తిగల డ్రైవర్లను ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ వెల్లడించారు. ఇంట్రెస్ట్ ఉన్న అభ్యర్థులు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు కనీసం 18 నెలల డ్రైవింగ్ అనుభవం కలిగి ఉండాలని సూచించారు. ఒకరోజు వేతనం కింద.. డ్యూటీ డ్రైవర్లకయితే రూ. 800లు అదే స్కూల్ బస్సు డ్రైవర్లకైతే రూ. 600లు చొప్పున చెల్లిస్తామని తెలిపారు. ఆసక్తి గలవారు ఆదోని ఆర్టీసీ డిపోలో సంప్రదించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కోరారు.


ఆదోని ఆర్టీసీ డిపో మేనేజర్ రఫీక్

## ఐక్యమత్యంతోనే యాదవుల అభివృద్ధి సాధ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** ఐక్యమత్యంతోనే యాదవుల అభివృద్ధి సాధ్యమవుతుందని అఖిలభారత యాదవ మహాసభ బనగానపల్లె నియోజకవర్గ కన్వీనర్ జి. మద్దయ్య యాదవ్ మండల అధ్యక్షులు ఎన్. ఘణ మద్దిలేటి యాదవ్ రిటైర్ ఉపాధ్యాయులు చల్లా బాలస్వామి యాదవ్ పేర్కొన్నారు. సోమవారంనాడు పలుకూరు గ్రామంలో యాదవ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. విద్య లేక యాదవులు వెనుకబడి ఉన్నారని విద్యతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో యాదవులకు తగిన ప్రాధాన్యత లేదన్నారు. అన్ని రాజకీయ పార్టీలు యాదవులను ఓటు బ్యాంకుగా చూస్తున్నాయని తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని యాదవులు ఐక్యమత్యంతో తమకు రావాల్సిన హక్కుల కోసం రాయితీల కోసం పోరాటం చేయాలన్నారు. విద్యతోనే యాదవుల అభివృద్ధి సాధ్యమని యాదవులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించుకోవాలన్నారు. యాదవ సంఘాన్ని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ మండల ప్రదాన కార్యదర్శి రాళ్లకొత్తూరు శంకర్ యాదవ్ ఉపాధ్యక్షులు నందవరం బాల వెంకటేశ్వర్లు యాదవ్, ఎల్.ఐ.సి శ్రీరాములు యాదవ్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, రామపుల్లయ్య యాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్, రాజశేఖర్ యాదవ్, తిరుపాల్ యాదవ్, మధుబాబు యాదవ్, రామకృష్ణ, రామచంద్రుడు యాదవ్, రాజశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బనగానపల్లె నియోజకవర్గ కన్వీనర్ మద్దయ్య యాదవ్

## ఎల్లో బుక్కు హామీలు గాలికి .. రెడ్ బుక్ రాజ్యాంగం అమలు

**– మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి**





**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఎల్లో బుక్కులోని హామీలు గాలికి వదిలేసి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం పట్టణంలోని 39, 40,41, 42 వార్డుల్లో బాబూ షూరిటీ -మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని రోజా కుంట షాధీఖానాలో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం 2024 ఎన్నికల్లో అమలు చేయలేని హామీలతో ప్రజలను మోసం చేశారని అన్నారు. మహిళలకు ఆడబిడ్డ నిధి అమలు చేస్తామని మోసం చేసి అధికారంలోకి వచ్చారని అన్నారు. ఆడబిడ్డ నిధి ఇవ్వాలంటే రాష్ట్రాన్ని అమ్మాలని మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు. తల్లికి వందనం పథకం పేరుతో కేవలం కొంత మందికి మాత్రమే అరకొరగా ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీ నేడు కేవలం ఆయా జిల్లాలకే పరిమితం చేయడం మహిళలను మోసం చేయడమేనని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని కోరితే అడిగిన వారి నాలుక మందమని ఎద్దేవ చేస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగలేదంటూ, సంపద సృష్టిస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటలు నేడు ఎక్కడికి పోయాయని విమర్శించారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ కక్ష్య పూరితంగా వైసీపీ నేతలను, ప్రభుత్వ ఉన్నతాధికారులను, సోషల్ మీడియా ప్రతినిదులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో నడుస్తున్న రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని ప్రజలకు తెలియజేయాలని ప్రతి మండల, గ్రామాల వైసీపీ నాయకులను, కార్యకర్తలను శిల్పా రవి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైసీపీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ శశికళారెడ్డి, కౌన్సిలర్లు గొల్ల లక్ష్మిదేవి, పున్నా రాజేశ్వరి, శిరీష, మాజీ కౌన్సిలర్లు లక్ష్మి నారాయణ, పున్నా శేషయ్య, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఐదు గేట్లు ఎత్తివేత

## శ్రీశైలం జలాశయానికి భారీగా వరద..

- ఇన్ ఫ్లో 2,42,724 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 1,75,156 క్యూసెక్కులు
- రెండు విద్యుత్ కేంద్రాల్లో ముమ్మరంగా విద్యుత్ ఉత్పత్తి

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం డ్యాం వద్ద కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతూ నాగార్జున సాగర్ వైపు పరుగులెడుతోంది.కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం మరలా పెరిగింది.భారీ వరద ప్రవహిస్తున్న నేపథ్యంలో నిన్నటి వరకు ఒక్క గేటు ద్వారా నాగార్జునసాగర్కు నీటిని విడుదల చేస్తున్న అధికారులు సోమవారం ఉదయం 6:30 గంటలకు ఒక గేటు, 11:30 గంటలకు మరొక గేటు, సాయంత్రం 6 గంటలకు మరొక గేటు మొత్తంగా ఐదు గేట్ల ద్వారా నాగార్జునసాగర్కు నీటిని విడుదల చేస్తున్నారు. ఐదు గేట్లను పది అడుగుల మేర ఎత్తి 1,08,260 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.సోమవారం సాయంత్రం 6 గంటల సమయానికి జూరాల,సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా 2,42,724 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది.ఐదు గేట్ల ద్వారా నీటి విడుదల తోపాటు అద నంగా విద్యుత్ ఉత్పత్తి ద్వారా 66,896 క్యూసె క్కుల నీరు దిగువకు విడుదలవుతుంది.కాగా జలా శయం బ్యాక్ వాటర్ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 31 వేల క్యూసెక్కులు, హెచ్ఎన్ ఎస్ఎస్ 2,401 క్యూసెక్కులు,మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,600 క్యూసె క్కుల నీటిని విడుదల చేశారు.జలాశయంలో నీరు పుష్కలంగా ఉండటంతో రెండు విద్యుత్ కేంద్రాల్లో ముమ్మరంగా విద్యుత్ ఉత్పత్తి చేపట్టారు.కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 30,328 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 15.445 మిలియన్ యూనిట్లు,భూగర్భ విద్యుత్ కేంద్రంలో 37,796 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 16.888 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు. ప్రస్తుతం డ్యాం నీటిమట్టం 882.80 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 203.4290 టీఎంసీలుగా నమోదైంది.భారీగా వస్తున్న వరద కారణంగా మరొక గేటును ఎత్తివేసే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## నాగుల చవితి వేడుకల్లో టీజీ వెంకటేష్ దంపతులు



పుట్టవద్ద పూజలు చేస్తున్న టీజీ వెంకటేష్ దంపతులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్న్యూస్ :** నాగుల చవితి వేడుకలను పురస్కరించుకుని సోమవారం నగరంలోని తన నివాసంలో ఉన్న నాగులకట్ట వద్ద రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ నాగుల చవితి సందర్భంగా ప్రతి ఏడాది తమ నివాసంలో ఉన్న పుట్ట వద్ద ప్రత్యేక అలంకరణలు చేయడంతో పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఇదే క్రమంలో ఈ ఏడాది కూడా నాగుల చవితి సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ దంపతులతో పాటు సమీప ప్రాంతంలోని ప్రజలు కూడా వచ్చి ఇక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నాగుల చవితికి ప్రజలందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని టీజీ వెంకటేష్ ఆకాంక్షించారు.

## అహోబిలంలో శ్రీ ప్రహ్లాద వరద స్వామి, గోదాదేవి అమ్మవార్ల కళ్యాణోత్సవం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సోమవారం సాయంత్రం శ్రీ ప్రహల్లాద వరదస్వామి గోదాదేవి అమ్మవార్ల కళ్యాణోత్సవం చూడ ముచ్చటగా జరిగింది. శ్రీ అహోబిలేశ్వరుల దివ్య శ్రీ సన్నిధిలో పుబ్బ నక్షత్రం రోజున శ్రీ గోదాదేవి(ఆండాళ్) తిరునక్షత్రం సందర్భంగా ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. శ్రీ ప్రహ్లాదవరద స్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్ల తో పాటు గోదాదేవి అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. సాయంత్రం శ్రీ స్వామి వారు గోదాదేవి సహితంగా తిరువీధులలో ఊరేగారు.అనంతరం నయనానందకరంగా భక్తుల గోవింద నామ స్మరణల మధ్య కల్యాణోత్సవం చూడ ముచ్చటగా జరిగింది.



## సూర్య ఎఫెక్ట్ స్పందించిన సూపరింటెండెంట్



**కర్నూలు విద్య, మేజర్న్యూస్ :** 'ఉద్యోగం గాలిలో దీపం' అనే శీర్షిక ఆదివారం సూర్యపత్రికలో ప్రచురితం కావడంతో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు సోమవారం స్పందించి సెక్యూరిటీ సిబ్బంది సమస్యలపై ఈగల్ హంటర్ సొల్యూషన్ కంపెనీ సిబ్బందితో మాట్లాడారు. అనంతరం సెక్యూరిటీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సెక్యూరిటీ సిబ్బందికి గతంలో రూ.9700లు, సూపర్వైజర్లకు రూ.11700లు వేతనం ఉండేదని ప్రస్తుతం సెక్యూరిటీ సిబ్బందికి రూ.12100లు, సూపర్వైజర్లకు రూ.14100లు వేతనం పెంచుతామని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి నెల జీతం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు.

## శ్రీశైలానికి రండి..ప్రధాని మోదీకి ఎంపీ శబరి ఆహ్వానం



ప్రధానికి ఆంజనేయ స్వామి ప్రతిమని అందజేస్తున్న దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** నంద్యాల ఎంపీ, టిడిపి లోక్సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రధాని నరేంద్ర మోదీని సోమవారం కలిశారు. భర్త శివచరణ్ రెడ్డి తో కలిసి ప్రధానికి ఆంజనేయ స్వామి ప్రతిమను అందజేశారు.అనంతరం నంద్యాల జిల్లాలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీశైల ఆలయాన్ని సందర్శించాలని ఆహ్వానించారు.ఈ సందర్భంగా పలు అంశాలపై వారు చర్చించారు.నంద్యాల పార్లమెంట్లో పరిధిలోని సమస్యలు,అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను మోదీకి వివరించారు.

## శ్రీశైలంలో వైభవంగా మల్లన్న వెండి రథోత్సవం



**శ్రీశైలం,మేజర్ న్యూస్ :** శ్రీశైల క్షేత్రంలో సోమవారాన్ని పురస్కరించుకొని భ్రమరాంబ మల్లి కార్జున స్వామి,అమ్మవార్లకు సాయంత్రం వెండి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించా రు. ముందుగా స్వామి, అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ సేవను నిర్వహించా రు.అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ఆశీనులను చేసి,అర్చకులు వేద మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అధికారులు,అర్చక స్వాములు పాల్గొన్నారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం : జిల్లా ఎస్పీ



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదులను విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. సోమవారం నగరంలోని కొత్తపేటలోని టుటౌన్ పోలీస్ స్టేషన్ పక్కనున్న ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 104ఫిర్యాదుల వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సిఐలు పాల్గొన్నారు.

## పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 86 ఫిర్యాదులు



ఫిర్యాదులను పరిశీలిస్తున్న నంద్యాల జిల్లా ఎస్పీ

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా మస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 86 ఫిర్యాదులు ప్రజలనుంచి వచ్చాయని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యకు తక్షణమే పరిష్కారం చూపాలని అన్నారు. ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, నిర్ణీత గడువులోపల ఫిర్యాదులను పరిష్కరించాలని అన్నారు.

## శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకున్న శ్రీశైల జగద్గురు పీఠాధిపతి



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి అమ్మవార్లను శ్రీశైల జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 1008 డా.చెన్న సిద్ధరామ పండితారాధ్యా శివాచార్య మహాస్వామీజీ సోమవారం దర్శించుకున్నారు. మల్లన్న దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్దకు విచ్చేసిన మహా స్వామీజీకి ఈవో శ్రీనివాసరావు,అలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం స్వామీజీ స్వామి,అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

## శ్రీశైల మల్లన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రావణ సోమవారం సందర్భంగా శ్రీశైలం మల్లన్న క్షేత్రంలో భక్తుల రద్దీ నెలకొంది.రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.పాతాళగంగలో పుణ్య స్నానాల అనంతరం దర్శనార్థమై ఆలయ క్యూలైన్లో బారులు తీరారు.దీంతో ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర క్యూ లైన్లన్నీ భక్తులతో కిక్కిరిశాయి.భక్తుల సౌకర్యార్థం దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేసింది.

